ఆరాధన క్రమము (ప్రభురాత్రి భోజన ఆరాధన)

పునరుద్ధరణ దినోత్సవ ఆదివారము

దేవుని సార్వభౌమత్వం, న్యాయం, మరియు శాంతిని గూర్చిన ఉత్సవము

(సభికుల ప్రత్యుత్తరము పెద్ద అక్షరములతో ఇవ్వబడినది)

సార్వభౌముడైన దేవుని ఆరాధింతుము:

మన ప్రభువైన యేసుకీస్తు ఈలాగు చెప్పెను: ఓ ఇశ్రాయేలు వినుము, మన ప్రభువైన దేవుడు ఒక్కడై యున్నాడు; నీ ప్రభువును నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణ మనస్సుతోను, నీ పూర్ణ శక్తితోను, నీ పూర్ణ వివేకముతోను ప్రేమిం పవలెను. ఈ ఆజ్ఞ అన్నింటిలో కన్న గొప్పదియు మొదటిదియునై యున్నది.

ప్రారంభ/ ఉత్సవ కీర్తన:

ట్రైసాజియోన్:

పరిశుద్ధ దేవుడు

పరిశుద్ధ మరియు సర్వశక్తుడా, పరిశుద్ధ మరియు అక్షయుడా మా పై దయచూపుము.

న్యాయము మరియు శాంతికి పిలుపు:

మరియు రెండవ ఆజ్ఞ ఏదనగా! నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము. వీటికంటె గొప్పదైన మరే ఆజ్ఞయు లేదనెను. ధర్మశాస్త్రమును మరియు ప్రవక్తల ఉపదేశమును వీటిపై ఆధారపడియున్నది.

ఒప్పుకోలు పిలుపు:

- మనము పాపము లేనివారమని చెప్పుకొనిన యెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మన లో సత్యముండదు. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.
- కాలము సంపూర్ణమైయున్నది, దేవునిరాజ్యము సమీపించియున్నది; మారుమనస్సు పొంది సువార్త నమ్ముడి.

ఒప్పుకోలు:

కనికరముగల తండ్రి, ఈరోజు మేము మీరు అనుగ్రహించిన స్వాతంత్ర్యముచే మీపేరిట చేరియున్నాము. కాని మా పొరుగువారిలో అనేకులు స్వతంత్రులు కారని గుర్తిస్తున్నాము. అన్యాయముపట్ల మా అనుచిత వైఖరినిగూర్చి చింతి స్తున్నాము. మాకు అనుగ్రహించబడిన స్వతంత్ర్యమును మా స్వార్థ్యలాభము మరియు స్వీయ భద్రతలకొరకు మాత్ర మే వాడుతున్నామని ఒప్పుకొనుచున్నాము; గాయపరచబడిన హింసించబడిన మా పొరుగువారిపట్ల మేము అనుకరి ంచిన అజ్ఞానమును నిర్దాక్షిణ్యమును ఒప్పుకొనుచున్నాము; ప్రభువైన యేసు, మమ్మును క్షమించుము. న్యాయము కొ రకు మీతో పాలుపంచుకొను ప్రజలవలె మమ్మును రూపాంతరపరచుము.

విముక్తి:

సర్వశక్తిగల దయగల దేవుడు మనకు క్షమాపణ అనుగ్రహించునుగాక. మన పాపములనుండి విముక్తి కలిగించును గాక, మన జీవితములను పునరుద్ధరించి పరిశుద్ధాత్మ కృప మరియు ఆదరణ అనుగ్రహించును గాక. తద్వార మన ము దైవికమైన నీతివంతమైన న్యాయపరమైన మరియు శాంతికరమైన జీవితమును జీవించుదుము గాక. ఆమేన్.

నడిపించువారు: 'ప్రభువు మీతో ఉండునుగాక'
ప్రజలు: **"మరియు తమరి ఆత్మతోను ఉండునుగాక"**

స్వీకరించు: న్యాయధిపతియైన, శాంతికరమైన దేవుడా, మీరు చూచునట్లు చూచుటకును, మీరు చేయునట్లు చేయుటకును మీ వాక్యము మా హృదయములను పునరుద్ధరించుచున్నందున మిమ్మును స్తుతించుచున్నాము. హింసాత్మకమైన, అణచివేతతోను, అపనమ్మకముతోను నిండిన వాతావరణములో, మమ్మును న్యాయమునకును శాంతికిని వారధులుగా చేయుమని మిమ్మును వేడుకొనుచున్నాము. తద్వార అందరును పరిశుద్ధాత్మతో ఏకమై యుగయుగములు మీతో ఏలుదుము గాక.

పాతనిబంధన వాక్యభాగము: నిర్గమకాండము 7: 1-7
పత్రికా వాక్యభాగము: రోమా 13: 1-7
ప్రత్యేక గీతము
సువార్త వాక్యభాగము: యోహాను 18: 33-38
ప్రసంగము:

నైసీన్ క్రీడ్: పరలోక భూలోకములకును, దృశ్యాదృశ్యములైన అన్నిటికిని సృష్టికర్తయగు సర్వశక్తిగల తండ్రియైన ఒక్కడే దేవుని నమ్ముచున్నాను. దేవుని అద్వితీయ కుమారుడును ఒక్కడే ప్రభువైన యేసుక్రీస్తును నమ్ముచున్నాను. ఆయన అన్ని లోకములకన్న ముందు తన తండ్రినుండి జన్మించినవాడును, దేవునినుండి దేవుడును, వెలుగునుండి వెలుగును, నిజమైన దేవునినుండి నిజమైన దేవుడును, సృజింపబడక జన్మించినవాడును, తండ్రితో ఏకత్వము గలవాడునైయున్నాడు. సమస్తమును ఆయన మూలముగ కలిగెను. ఆయన మనుష్యులమైన మనకొరకును, మన రక్షణకొరకును, పరలోకమునుండి దిగివచ్చి, పరిశుద్ధాత్మ వలన కన్యయగు మరియయందు శరీరధారియై మనుష్యుడాయెను; ఆయన మన కొరకు పొంతి పిలాతు కాలమందు సిలువవేయబడెను; ఆయన బాధపడి పాతిపెట్టబడెను. లేఖనముల ప్రకారము మూడవ దినమున తిరిగిలేచి, పరలోకమునకెక్కి తండ్రి కుడిచేతివైపున కూర్చుండియున్నాడు. ఆయన సజీవులకును, మృతులకును తీర్పు తీర్చుటకును మహిమతో తిరిగివచ్చును. ఆయన రాజ్యమునకు అంతము లేదు. పరిశుద్ధాత్మను నమ్ముచున్నాను, ఆయన ప్రభువును, జీవమిచ్చువాడును, తండ్రినుండియు కుమారునినుండియు బయలుదేరువాడును, తండ్రితోను కుమారునితోను కూడ ఆరాధింపబడి మహిమపొందువాడును, ప్రవక్తలద్వారా పలికినవాడునై యున్నాడు. మరియు సార్వత్రికమును అపొస్తలికమునైన ఒక్కటే పరిశుద్ధ సంఘమును నమ్ముచున్నాను. పాప విమోచనము కొరకైన ఒక్కటే బాప్తిస్తమును ఒప్పుకొనుచున్నాను. మృతుల పునరుత్థానము కొరకును, రాబోవు యుగముయొక్క జీవముకొరకును ఎదురుచూచున్నాను.

ప్రకటనలు:

కానుకలు:

విజ్ఞాపన ప్రార్థనలు:

ఈ పునరుద్ధరణ దినోత్సవ ఆదివారమున, మీయొక్క సార్వభౌమత్వ న్యాయ శాంతికరమైన ఉత్సవమున స్త్రీలు, పురుషులు మరియు పిల్లలు మోసపరచబడి, తెలియని ప్రదేశములకు కొనిపోబడి వ్యభిచారకూపములోనికి నెట్టబడి, మరికొందరు బానిస చాకిరీలకు, యజమానుల లాభార్జనలకొరకు అమ్మివేయబడినవారిని గూర్చి విని మా హృదయములు భారభరితమై యున్నవి. ఈరకమైన బానిసత్వకోరలనుండి విడిపించబడవలెనని మేము వారినిగూర్చి వేడుకొనుచున్నాము. దేవా మీ కనికరము చూపుము.

మా ప్రార్థన వినుము

బానిసత్వ బాధితులను క్రూరుల హస్తములనుండి ఈనాడే విడిపించుము దేవా. మరియు చీకటిలో వెలుగై ఉండవలెనని ప్రయత్నిస్తు, విడిపించుటకు పంపబడిన వారిని కాపాడుము, దేవా మీ కనికరము చూపుము.

మా ప్రార్థన వినుము

కృపగల దేవా, పునరుద్ధరింపబడిన వారి పునరావసము కొరకును, వారు త్వరిత గతిన స్వతంత్ర్యజీవితములో పాదు కొనుటకు సహాయము చేయుము. మా విరుగగొట్టబడిన జీవితములను కట్టగలుగు మీ కృపకై వందనములు. దేవా మీ కనికరము చూపుము.

మా ప్రార్థన వినుము

నేరస్తుల తమ నేరములను ఒప్పుకొనుటద్వారా వారి తప్పైన క్రియలకు వారు లెక్కకలిగియుండునట్లు మీ జ్ఞానము కొరకు వేడుకొనుచున్నాము. వారు పశ్చాత్తాపమునొంది మీ యొద్దకు వచ్చునట్లు వారికొరకు వేడుకొనుచున్నాము. దేవా మీ కనికరము చూపుము.

మా ప్రార్థన వినుము

సర్వశక్తిగలదేవా, న్యాయవ్యవస్థను పునర్వవస్థీకరించగలిగిన ప్రపంచములోని నాయకత్వ అధికార హోదాలో ఉన్న వారికొరకు ప్రార్థిస్తున్నాము. తద్వారా భవిష్యత్తులో ప్రజలందరియొక్క హక్కులు గౌరవము భద్రపరచబడును. హింస మరియు అక్రమము విస్తరించకుండా వారందరు కలిసిపనిచేయుటకు వారికి సహాయము చేయుము. దేవా మీ కనికరము చూపుము.

మీ కుమారుడును మా రక్షకుడైన యేసు క్రీస్తు నిమిత్తము ఈ మా ప్రార్థన వినుము.

<u>ప్రత్యుత్తర ప్రార్థన:</u>

తండ్రి, మానవజాతి ఈ పరిధిలో వృద్ధినొందునట్లు ఆదియందు మీరు ప్రతిష్టితమైన వ్యవస్థను ఉద్దేశ్యపూర్వకముగా రూపొందించారు.

మీరు న్యాయమును సృష్టించారు మరియు మీరు న్యాయమును ప్రేమించారు.

కాని మాయొక్క తిరుగుబాటు వలన ఈ వ్యవస్థ పతనమైనదని మేము గుర్తించుచున్నాము.

తండ్రి మమ్మును క్షమించుము.

క్రీస్తునందున్న పరసంబంధమైన న్యాయము మరియు కనికరము సిలువయొద్ద కలిసినవి. మీరు పేదలకు సువార్తను ప్రకటించుటకు, చెరలోనున్నవారికి మరియు నలుగగొట్టబడినవారికి విడుదలను ఇచ్చుటకు వచ్చితిరి.

మమ్మును విమోచించినందుకు మీకు వందనములు, తండ్రి, మీరు మాత్రమే ఇవ్వగలిగిన నిరీక్షణ మరియు స్వతంత్ర్యముకొరకై స్తోత్రములు. మీ నామమున ప్రతి కాడి విరుగగొట్టబడునట్లు, అనైతిక బంధకములు విడిపించబడునట్లు మరియు నలుగగొట్టబడినవారు స్వతంత్రులు అగునట్లు ప్రార్థిస్తున్నాము. మీరు న్యాయవ్యవస్థను స్థిరపరచవలెననియు, అవినీతిపరులు అధికారములనుండి తొలగించబడునట్లు ప్రార్థిస్తున్నాము. తమను కాపాడుకోలేని వారికొరకు తమ స్వరమునెత్తు వారిని తద్వారా మీ ఉద్ధేశ్యములను నెరవేర్చువారిని లేవనెత్తుము. వెలివేయబడినవారికొరకైన మీయొక్క హృదయమును గుర్తిస్తూ మా యొక్క ఆలోచనా విధానములన్నిటిని మీకు సమర్పిస్తున్నాము. మా ప్రేమ వృద్ధినొందునట్లు మీహృదయమును కనికరముతో నింపువాటితో మమ్మును నింపుము.

మాయందు తిరుగుబాటు, విరోధమైన కార్యములున్నను మీరు మమ్మును ప్రేమించుట అపలేదు. తమకు ఇవ్వబడిన అధికారమును దుర్వినియోగపరచినవారిని తద్వారా ఇతరులకు హానికలిగించినవారిని మేమును అట్టి ప్రేమతో స్వీకరించునట్లు కృపచూపుము. కఠినమైన హృదయములు సయితము మృదువగునట్లు మా విశ్వాసమును వృద్ధిపరచుము. అవసరతలలోనున్న వారు మరువబడకుండునట్లు, పేదవారి నిరీక్షణ తొలగించబడకుండును గాక. మమ్మును మీ సమాధానమునకు శాంతికిని దూతలుగా చేయుము. ఇహమందంతట మీ మహిమతో నింపబడునుగాక.

ఆమేన్.

<u>మొదటి ఆశీర్వాదము:</u> ప్రభువైన యేసుక్రీస్తు కృప, దేవుని ప్రేమ, పరిశుద్ధాత్మ సహవాసము మనందరితో ఎల్లప్పుడును ఉండునుగాక. ఆమేన్.

<u>పిదప ప్రభురాత్రిభోజనము కొనసాగవచ్చు.</u>